2024 FLC IN-GATHERING LITURGY

SELF.-CARE IS EARTH CARE

కనిష్ఠ నాణెపు సహవాసము అంతర్జాతీయ కనిష్ఠ నాణెము (ICFLC)సహవాసము యొక్క మార్గదర్శకాలతో సమర్పించబడుతున్న కూడిక.

ఈ సహవాసంలో స్థానిక సంఘ స్త్రీలకు వారు పాడే పాటలకు, ప్రదర్శించే నాటికలకు, బృంద చర్చలకు, సందేశములకు, సాక్ష్యములకు అవకాశం కల్పించబడుతుంది. అలాగే ఈ సహవాసం కొంతమంది నాయకురాళ్లు మరియు వారి యొక్క సందేశాలతో విస్తృత ప్రాతినిధ్యానికి వేదిక అవుతుంది.

ఈ కూడికకు సంబంధించిన ఆరాధన క్రమము ప్రతి సంవత్సరం జూలై మాసంలో ప్రచురించబడి పంపిణీ చేయబడుతుంది. సాంప్రదాయాన్ని అనుసరించి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఆచరించే కనిష్ఠ నాణేపు సహవాసానికి సిద్ధపరచబడుతుంది. అయితే ఆయా సంఘాలు వారి యొక్క అనుకూలతను బట్టి అన్ని సాంప్రదాయాల వారు అన్ని శాఖల వారు స్త్రీల సహవాసము వారు వారి స్థానిక సంఘములలో దీనిని ఆచరిస్తారు.

ప్రార్థన వృత్తమును అనుసరించి ఈ సంవత్సరానికి సిద్ధపరిచిన ధ్యానాంశము ' స్వీయ స్వస్థత - లోక స్వస్థత: స్వీయ సంరక్షణయే భూసంరక్షణ'. భూనివాసులమైన మనమందరము స్వీయ సంరక్షణ కలిగియుండుట ద్వారానే భూమిని పరిరక్షించ గలము. మనల్ని మనము సంరక్షించుకొని భూమిని పరిరక్షించుట ద్వారా ఇతరులతో సంఘటితము కాగలము. అలాగే మనము పని చేసుకొనుచు దేవుని అద్భుతమైన సృష్టిని కూడా పనిచేయునట్లు మలచగలము.

మీ స్థానిక సంఘాలలో ఈ ఆరాధన జరిపించుట ద్వారా కలిగిన ప్రయోజనాన్ని మీ వ్యక్తిగత అభిప్రాయాలను, ఫోటోలను icflcph@gmail.com కు పంపగలరు. మిమ్మును కదిలించే అర్థవంతమైన ఆరాధన మీరు కలిగియుందురు గాక.

సిద్ధపాటు

పరిశుద్ధ స్థలము యొక్క మధ్య భాగంలో సిలువను ఉంచండి - ఇది యేసుక్రీస్తుకు సాదృశ్యము. మీ సాంప్రదాయ వస్త్రముతో కలిపి తెరిచి ఉంచిన పరిశుద్ధ గ్రంథమును సిలువ ముందు భాగములో ఉంచండి. సిలువకు ఎడమ భాగంలో నిరాకారమైన ప్రకృతిని ప్రతిబింబించే విధముగా చెల్లాచెదురుగా ఉన్న మంటలు, చెట్లు లేని పర్వతములు, భూకంపము, వరదలు, క్షేమమును ప్రతిబింబించే దృశ్యములు ఉంచవలెను. సిలువకు కుడివైపున ప్రకృతి రమణీయత సౌందర్యము సెలయేర్లు మొదలగు వాటిని ప్రతిబింబించే మనోహర దృశ్యమును ఉంచవలెను.

*(7) ఏడుగురు స్త్రీలు స్థానిక సాంప్రదాయమును అనుసరించిన దుస్తులను ధరించి ఈ క్రింది వాటిని చేతబూని పరిశుద్ధ స్థలమునకు తీసుకొని రావలెను.

* వెలుగు (క్యాండిల్, దీపము etc)

* నీరు

* మట్టి

* సూర్య చంద్ర నక్షత్రాలు, మేఘములను ప్రతిబింబించే వస్తువులు

* మొక్కలు

* మనుషులను జంతువులను ప్రతిబింబించే వస్తువులు

* పగిలిన కుండ లేదా బాన ( ప్రవేశ ద్వారము వద్ద నుండి ఆరుగురు స్త్రీలు, శ్రావ్య సంగీతమునకు అనుగుణంగా నర్తించుచు పరిశుద్ధ స్థలము యొద్దకు చేరుదురు. వారు చదువు వలసిన భాగము చదువు వరకు వారి చేతిలోనున్న దృశ్య సాధనములతో పరిశుద్ధ స్థలము ముందు నిలిచి ఉండవలెను)

ఆరాధనకు పిలుపు వాక్యములు

నాయకురాలు: ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది

సంఘము: మనము మన సృష్టికర్త అయిన ఎడబాయని దేవుని ప్రేమను బట్టి ఉల్లసించుచున్నాము. సృష్టి అంతటి ఆయన నమ్మకము కలిగి ఉన్నాడు.

నాయకురాలు : సృష్టి సూర్యోదయము సూర్యాస్తమల ద్వారా మాట్లాడుతున్నది.

సంఘము: పగటికి పగలు బోధ చేయుచున్నది రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది.

నాయకురాలు : దేవుని ఉపదేశములు నిర్దోషమైనది అవి హృదయమును సంతోషపరుచును.

యెహోవా ఏర్పరిచిన ధర్మము నిర్మలమైనది అది కనులకు వెలిగిచ్చును.

సంఘము : మా సహవాసంలో నీ సాన్నిద్యమును కనబరుచుము.

మీ చిత్తము జరిగించుట కొరకు మా జీవితములను సిద్ధపరచుము.

ఈ ఆరాధన యొక్క ఉద్దేశ్యమును తెలియజేయుచు ఆహ్వానమును పలుకవలెను

ధ్యానము:

మొదటి స్త్రీ (వెలుగు): ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. చీకటి అగాధమును చూసి దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను. వెలుగు మంచిదైనట్టు దేవుడు చూచెను.

రెండవ స్త్రీ(నీరు): మరియు దేవుడు జలముల మధ్య ఒక విశాల స్థలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచును గాకని పలికెను.

దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను వేరుపరుపగా ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని పేరు పెట్టెను. అది మంచిదని దేవుడు చూచెను.

మూడవ స్త్రీ( నేల, భూమి): దేవుడు ఆకాశము క్రిందనున్న జలములొక చోటనే కూర్చబడి ఆరిన నేల కనబడును గాక అని పలుకగా ఆ ప్రకారమాయెను. దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను. జల రాశికి ఆయన సముద్రములని పేరు పెట్టెను. దేవుడు గడ్డిని విత్తనములు ఇచ్చు చెట్లను భూమిమీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫలవృక్షములను భూమి మొలిపించును గాక అని పలకగా ఆ ప్రకారమాయెను. అది మంచిదని దేవుడు చూచెను.

నాలుగవ స్త్రీ ( అంతరిక్షము ): దేవుడు పగటిని రాత్రిని వేరుపరచినట్లు ఆకాశ విశాలమందు చేతులు కలుగును గాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండునని, దేవుడు రెండు గొప్ప జ్యోతులను పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని వేలుటకు చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను. అది మంచిదని దేవుడు చూచెను.

ఐదవ స్త్రీ( వృక్షములు) : దేవుడు జీవము కలిగి చలించు వాటిని జలములు సమృద్ధిగా పుట్టించును గాకనియు, పక్షులు భూమిపైని ఆకాశ విశాలములో ఎగురును గాకనియు పలికెను. దేవుడు జలములలో వాటి వాటి జాతి ప్రకారము జలములు సమృద్ధిగా పుట్టించిన మహా మత్స్యములను, జీవము కలిగి చలించి వాటిని, దాని దాని జాతి ప్రకారము రెక్కలు గల ప్రతి పక్షిని సృజించెను. అది మంచిదని దేవుడు చూచెను.

ఆరవ స్త్రీ ( మనుషులు జంతువులు ): దేవుడు ఆయా జాతుల ప్రకారము అడవి జంతువులను ఆయా జాతుల ప్రకారము పశువులను ఆయా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును చేసెను. దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదుమని స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించును ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిందించి దానిని లోబరుచుకొనుడి. సముద్రపు చేపలను

ఆకాశ పక్షులను భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను. దేవుడు ఇదిగో భూమి మీద ఉన్న విత్తనములు ఇచ్చి ప్రతి చెట్టును విత్తనములు ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను అవి మీకు ఆహారమగును. భూమి మీద నుండు జంతువులన్నిటికిని ఆకాశ పక్షులన్నిటికీని భూమి మీద ప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగునని పలికెను. దేవుడు తాను చేసిన పని యావత్తును చూచినప్పుడు అది చాలా మంచిదిగా ఉండెను.

# అనుకూల కీర్తన పాడదగును

కొద్ది సమయం పాటించిన అనంతరము

ఏడవ స్త్రీ ( పగిలిన కుండతో ): మన నివాసమైన భూమి పగిలిన కొండతో సరిపోల్చడమైనది. దేవుని ఆజ్ఞను పాటించకపోవడం వలన భూమండలము నకు ఏర్పడిన విపత్తులు, వైపరీత్యాలు భూమి యొక్క స్వరూపమును ఛిద్రం చేశాయి. పరదైసు వంటి ఈ భూమండలము విషపూరితమై పక్షులు వృక్షములు, చిన్నారులు చనిపోవుటకు కారణమవుతున్నది.

దేవుడు మంచిదని చూచిన సృష్టి మంచిని కోల్పోయినది. సర్వ సృష్టితో దేవుని యొక్క నిబంధన అతిక్రమించబడినది. భూ మండలము స్వార్థముతోను దురాశతోను పాలించబడుచున్నది. ఇక్కడ యుద్ధములు ఆకలి అసూయ, ద్వేషము,  అనారోగ్యము, ఇంకా ప్రకృతి వైపరీత్యములు, భూకంపములు తీవ్రమై భూమిని పాడు చేస్తున్నాయి.

కొద్ది సమయము మౌనము పాటించవలెను.

పాపపు ఒప్పుకోలు

నాయకురాలు: జీవ ప్రదాతవైన దేవా, భూ మండలము దోపిడీకి గురి అయిన కారణంగా సృష్టితో మేము ములుగుచున్నాము.

సంఘము: నీ కృప మాకు కనబరుచుము

నాయకురాలు : జీవప్రదాతవైన దేవా, కలుషితమైన నీటి కారణముగా సృష్టితో మేము మూలుగుచున్నాము.

సంఘము: నీ కృప మాకు కనబరుచుముస్త్రీలు : ఓ దేవా, కేవలము యుద్ధములను నివారించమని ప్రార్థించటమే కాక సమాధానము కలిగిన ప్రపంచమును నిర్మించుకొనుటకు నీవు మాకు అనుగ్రహించిన వనరులను ప్రతిపాదనలను అనుసరించి ఇతరులతో సమాధానము కలిగి జీవించినట్లు చేయుము.

పురుషులు: ఓ దేవా,ఆకలి బాధలు లేని సమాజము కొరకు ప్రార్థించడమే కాక, ఆకలిదప్పులు గల వారిని పోషించుటకు నీవు మాకు అనుగ్రహించిన వరములను అనుసరించి స్వార్థ త్యాగముతో పొరుగువారి ఆకలి తీర్చునట్లు చేయము

స్త్రీలు: ఓ దేవా, పక్షపాతం పాటించిన సమాజం కొరకు ప్రార్థించుట మాత్రమే కాక, నీవు మాకు అనుగ్రహించిన అవగాహనను బట్టి యోగ్యులైన వారిని గమనించి అవకాశములను కల్పించునట్లు చేయుము.

పురుషులు: ఓ దేవా, నిరాశ నిస్పృహలో ఉన్న వారిని ఆదరించమని ప్రార్థించుటయే కాక, నీవు మాకు అనుగ్రహించిన వనరులను శక్తిని వినియోగించి నిరాశలోనూ నిస్పృహలోను ఉన్నవారికి నిరీక్షణ కలుగునట్లు చేయుటకు మాకు సహాయము చేయుము.

స్త్రీలు: ఓ దేవా, మేము కేవలము అనారోగ్యములను నివారించమని ప్రార్థించువారిగానే కాక నీవు మాకు అనుగ్రహించిన వరములను ఉపయోగించి వారిని ఆదరించి స్వస్థపరచుటకు సహాయము చేయునట్లుగా మమ్మును మలచుము.

నాయకురాలు: కాబట్టి ప్రభువా మమ్మును క్షమించమని ప్రార్థించుటయే కాక మా బలహీనతలను నివారించి మాకు దృఢత్వమును నిశ్చయతను ధైర్యమును అనుగ్రహించి కేవలము ప్రార్థనతో మాత్రమే కాక కార్యములతో నీ సేవ జరిగించునట్లు చేయుము.

కొద్ది సమయము మౌనము పాటించవలెను

అందరూ కలిసి ప్రార్థించవలెను

పరిశుద్ధాత్మ రమ్ము, ఈ సర్వ సృష్టిని వినూత్నపరచుము

మా శ్రమలో సహాయము చేయుము.

నీ బలము శక్తి అనుగ్రహించి

మమ్మును పునరుద్ధీవింపజేయునట్లు మా సంఘమును వినూత్నపరచుము.

నీ న్యాయపు వెల్లువలో ఈ లోకము పయనించినట్లు చేయుము. నదులలోని నీరు దప్పికగల వారి దాహము తీర్చినట్లు చేయుము.

నీ ప్రేమను మాలో రగిలింపజేయుము

నీ స్వస్థత ఆత్మతో రోగులను స్పర్శించి వారిని రూపాంతర పరుచునట్లుగా మమ్మును మార్చుము. ఆమెన్.

బైబిల్ పాఠము :

అపోస్తుల కార్యములు 9:36 - 42

ప్రసంగము

( ప్రసంగానంతరము కొందరిని ఈ క్రింది వాటిని సూచించు విధానంలో అభినయము ద్వారా గాని ప్రశ్నోత్తరముల రీతిలో గాని ప్రదర్శించుటకు సిద్ధపరచవలెను )

కనిష్ఠ నాణెము సహవాసము యొక్క ఉద్దేశ్యములను తెలియజేయవలెను

కానుకల స్వీకరణ

కానుకల కొరకును కనిష్ఠ నాణేపు సహవాసము కొరకు ప్రార్థించవలెను

మేళ్లన్నీ ఇచ్చు దేవునిన్

స్తుతించు సర్వసృష్టియున్

నుతించు మోక్ష సైన్యముల్

పితృ పుత్ర శుద్ధాత్మలన్... ఆమెన్

#అనుకూల కీర్తన పాడదగును

(ఈ కీర్తన పాడు సమయములో ఆరాధన ప్రారంభంలో పరిశుద్ధ స్థలము దగ్గర ఉంచబడిన వస్తువులన్నింటినీ క్రమములో పెట్టవలెను)

సంకల్ప ప్రార్థన

భూమండలమా మాకు స్థిరత్వం బోధించుము గడ్డి పువ్వులు నీ వెలుగులో స్థిరత్వం కలిగి యున్నవి

శ్రమలు అనుభవించుట మాకు నేర్పించుము

పురాతనమైన రాళ్లు జ్ఞాపకము లతో శ్రమ పడుచున్నవి

ఆహారమా విధేయత మాకు నేర్పుము వికసించునవి విధేయత కలిగి ఉండునట్లుగా

భూమండలమా సంరక్షణ మాకు నేర్పించుము

తల్లి తన బిడ్డలను సంరక్షించునట్లు

భూమండలమ్మ మాకు ధైర్యము నేర్పించుము

వృక్షములు ఒంటరిగా నిలబడినట్లు

భూమండల మాకు పరిధిని నియమించుము చీమ తన పరిధిలో సురక్షితముగా నివసించినట్లు

భూమండలమా స్వేచ్ఛను ప్రసాదించుము

పక్షిరాజు అనంత ఆకాశంలోనికి ఎగురుచున్నట్లు

భూమండలమా నాకు గుర్తింపును ఇయ్యుము

రాలే ఆకులు గుర్తించబడినట్లు

భూమండలమా పునరుత్పత్తిని నేర్పించుము

విత్తనము తిరిగి మొలకెత్తునట్లు

భూమండలమా నన్ను నేను మరుచున్నట్లు చేయుము

మంచు తన రూపమును కరిగించుకొనునట్లు

భూమండలమా దయ కలిగి ఉండుట నేర్పించుము

ఎండిన భూములు వర్షం కొరకు విలపించినట్లు

ఆమెన్.... ఆమెన్... ఆమెన్

విజ్ఞాపన ప్రార్థనలు

వ్యక్తిగత మరియు సంస్థాగత ప్రార్థన అవసరతలు ఈ సమయంలో ప్రార్థించవచ్చును

ముగింపు ప్రార్థన

సహవాస దీవెన వాక్యములు :

నాయకురాలు: మీరు సంతోషంగా బయలు వెళ్ళుదురు

సమాధానము పొంది తోడుకొని పోబడుదురు

మీ ఎదుట పర్వతములను మెట్టలను సంగీత నాదము చేయును

పొలములోని చెట్లను చప్పట్లు కొట్టును

ముండ్ల చెట్లకు బదులుగా దేవదారు వృక్షములు మొలుచును

దురదగొండి చెట్లకు బదులుగా గొంజి వృక్షములు ఎదుగును

అది యెహోవాకు ఖ్యాతిగానూ

ఆయనకు కొట్టివేయబడని నిత్యమైన జ్ఞాపక సూచనగానూ ఉండును. ఆమెన్

#ఒకరితో ఒకరు సమాధానమును పంచుకొనుట

(ఒకరి చేతులు ఒకరు పట్టుకొనవలెను)

సృష్టిలో నర్తించు దేవుడు ,

మానవ ప్రేమతో హత్తుకొను దేవుడు

ఉరుములతో మన జీవితములను కంపింపజేయు దేవుడు

అధికారము నుండి విడిపించి దీవించి లోకమంతటికి సమాధానమును నీతిని దయచేయును గాక! ఆమేన్

కనిష్ఠ నాణేపు సహవాసము యొక్క ఆవిర్భావము

1. కనిష్ఠ నాణేపు సహవాసము (FCL) ప్రపంచశాంతి, న్యాయము, సమాధానముల కొరకు ప్రార్థించు అంతర్జాతీయ వసుదైక ప్రార్థన ఉద్యమము.ఈ సహవాసము ద్వారా మన చుట్టూ ఉన్న స్త్రీలు ప్రపంచంలోని ఇతర స్త్రీల యొక్క కష్టములలో సంఘీభావమును తెలియజేయుటకు సమాధానముతో ప్రార్థించి బలపరుచుటకు ఉద్దేశించబడినది.

2. కనిష్ఠ నాణేపు సహవాసము (FCL) భారతదేశస్తురాలైన శాంతి సోలమన్ గారికి దేవుడు అనుగ్రహించిన దర్శనము ద్వారా ఉద్భవించినది. ఈమె వారి బృందములోని ఏడుగురు సభ్యురాండ్రతో 1956వ సంవత్సరంలో ఆసియాలోని వివిధ దేశములను పర్యటించిన పసిఫిక్ మిషన్ టీమ్ సభ్యురాలు. ఈ మిషన్ అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ప్రెస్బిటేరియన్ చర్చి పక్షముగా డాక్టర్.మార్గరెట్ శానన్ గారి నేతృత్వములో పనిచేయుచున్నది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఆసియా దేశాలలో నిందించబడి గాయపడిన అనేక మంది స్త్రీల గాధలను పరిస్థితులను ఈ మిషన్ పనిలో భాగముగా శాంతి గారు గమనించారు. దక్షిణ కొరియా మరియు భారతదేశానికి ఉన్న అనిశ్చిత పరిస్థితుల వలన శాంతి గారికి దక్షిణ కొరియా వారు వీసా ఇవ్వలేదు. ఆమె ఫిలిప్పీన్స్ లోనే ఆగిపోయి తాను గమనించిన స్త్రీల యొక్క స్థితి మెరుగుదల కొరకు ప్రభువుని ప్రార్థిస్తూ ఉన్నది.

3. ఈ మిషన్ బృందం ఫిలిప్పీన్స్ లో ఆమెను కలిసినప్పుడు మానవ కల్పితమైన సరిహద్దులను దాటి విశ్వవ్యాప్తంగా ప్రార్థించడానికి స్త్రీలందరూ సమాయత్తం కావాలనే తన దర్శనాన్ని వివరించారు. ప్రార్థించిన ప్రతిసారి నాణెములలో కనిష్ఠ నాణెమును తీసి పక్కన ఉంచాలని ఆ నాణయములన్నిటిని కూడబెట్టి వైశాల్యానికి నిర్లక్ష్యానికి నిందలకు గురైన స్త్రీలకు రక్షణను న్యాయమును సమాధానమును కల్పించడానికి సహాయంగా ఉపయోగించాలని కోరారు. వారి వారి దేశాలలో చలామణి అవుతున్న నాణెములలో కనిష్ఠ నాణెమును ఈ దైవ కార్యమునకు

వినియోగించాలని సూచించారు. ఆయా దేశాలలోని స్త్రీలు సామాజికంగానూ ఆర్థికంగానూ నిలబడగలటానికి సాధికారతతో జీవించటానికి కారణమయ్యింది.

4. నీతి న్యాయము సమాధానములను నెలకొల్పే ఈ కార్యక్రమంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ప్రెస్బిటేరియన్ చర్చి, ఆసియా ఖండంలోని సంఘములలోని స్త్రీలు కలసి స్త్రీల సముద్ధరణకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. పసిఫిక్ మిషన్ టీం శాంతి గారి ప్రతిపాదనను అంగీకరించడం వలన కనిష్ట నాణేపు సహవాసము ఏర్పడినది